ప్రజాశక్తి

శుక్రవారం 10 జనవరి 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

చీరాల వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి

- చేనేత కార్మికులను ఆదుకొనేలా సహకరించాలి..
- కేంద్ర బృందానికి విన్నవించిన కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మినీ ముంబయిగా ప్రాచుర్యం పొందిన చీరాల ఉత్పత్తి చేస్తున్న వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వెంకటమురళి కోరారు. 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' కింద ఎంపికైన చీరాల కుప్పడం చీరలకు జాతీయస్థాయిలో ప్రత్యేకత ఉందని తెలిపారు. ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కింద చీరాల కుప్పడం చీరలు ఎంపికైన నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిశీలన కోసం కేంద్ర బందం సభ్యులు ఇష్ దీప్, డాక్టర్ దివ్యడింగ్రా గురువారం బాపట్ల జిల్లాకు చేరుకున్నారు. కేంద్ర బందం సభ్యులను కలెక్టర్ జె.వెంకట మురళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి.. అభినందనలు తెలిపారు. చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కుప్పడం చీరల ప్రదర్శనను కేంద్ర బృందం సభ్యులు, కలెక్టర్ కలిసి పరిశీలించారు. అనంతరం పిపిటి ద్వారా చీరాలలో చేనేత వస్త్రాల ఉత్పత్తులు, అమ్మకాలు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై చేనేత జౌళిశాఖ అధికారులు కేంద్ర బృందానికి నివేదిక అందజేశారు. దేశ స్వాతంత్ర్య ▶ 2లో

అర్జీలు పరిష్కారమయ్యేనా.?

- భూ సమస్యలు పరిష్కరించకుంటే మళ్లీ అవే విన్నపాలు వచ్చే అవకాశం
- జిల్లాలో రెవెన్యూ సదస్సులకు మొత్తం 16,800 వినతులు

రెవెన్యూ సదస్సుల ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రెవెన్యూ సదస్సుల్లో భూసమస్యలపై 16,800 అర్జీలు అందాయి. వీటిలో 3,210 మాత్రమే పరిష్కారం చేయగలిగారు. మిగిలినవి పెండింగులోనే ఉన్నాయి. రానున్న కాలంలో వీటిని పూర్తిగా పరిష్కరించాల్సి ఉంది. లేకుంటే మళ్లీ రెండు నెలలు తర్వాత అవే అర్జీల రూపంలో అధికారుల వద్దకు వస్తాయి. పాత సమస్యలే కొత్త అర్జీలపై ఉంటాయి. ఈ తరుణంలో వీటి పరిష్కారం రెవెన్యూ యంత్రాంగానికి సవాలుగానే ఉంది.

ఎప్పుడో తయారుచేసిన రెవెన్యూ చట్టాలు. ఏది పరిష్కారం చేయాలన్నా చట్టం ఇలా ఉంది? అలా ఉంది? ఈ జీవో ప్రకారం కుదరదు? ఆ జీవో ప్రకారం చేయడానికి వీల్లేదు. ఇలా అనేక సాకులతో భూసమస్యలు, వివాదాలను పరి ష్కారం చేయడంలో రెవెన్యూ యంత్రాంగం అలక్ష్యం చేసింది. కరణాల వ్యవస్థ పోయింది. విఆర్‌ఒల వ్యవస్థను క్షేత్రస్థాయిలో తెచ్చారు. రైతుల భూములకు సంబంధించిన రికార్డు లను సక్రమంగా అందుబాటులో ఉంచడంలో ఇప్పటికీ వైఫల్యమే కొనసాగుతోంది. ఇప్పటికీ హద్దు వివాదాలు, సర్వే నెంబర్లలో తప్పిదాలు, విస్తీర్ణాల అవకతవకలు, కోర్టు వివాదాలు, వాటాల సమస్యలు ఉన్నాయి. కంప్యూటరీకరణ వచ్చాక కూడా సమస్యలు పెరిగాయి. వెబ్‌ల్యాండ్ సమస్యలు ▶ 2లో

మంత్రుల సమక్షంలో టిడిపిలో చేరిన 'గుంటక', పలువురు కౌన్సిలర్లు

ప్రత్యేక జిల్లాగా 'మార్కాపురం'

అద్దంకి, కందుకూరును 'ప్రకాశం'లో విలీనం చేస్తాం.. ▶ 7లో

చీరాల వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యమంలో చీరాల-పేరాల ఉద్యమ ప్రాశస్త్యాన్ని కేంద్ర బందం సభ్యులకు అధికారులు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ విదేశీ వస్త్రాలను వ్యతిరేకించాలని మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపు అందుకున్న చీరాల పేరాల చేనేత కార్మికులు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారని వివరించారు. నేత వస్త్రాల ఉత్పత్తులకు చీరాల క్షీరపురిగా మారిందన్నారు. 16,368 మంది చేనేత కార్మికులు మగ్గాలనే ఆధారం చేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. చేనేత సహకార సంఘాలలో 7,850 మంది చేనేత కార్మికులు సభ్యులుగా ఉన్నారని వివరించారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద చీరాల కుప్పడం చీరలను ఎంపిక చేసి అధికారికంగా ప్రకటిస్తే చేనేత కార్మికులను మరింత ఆదుకున్నట్లు అవుతుందన్నారు. చేనేత కార్మికులకు కేంద్రం నుంచి రాయితీలు, బహుళ ప్రయోజనాలు కల్పించేలా సహకరించాలని కలెక్టర్ కోరారు.

చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు వనజ మాట్లాడుతూ సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్న చేనేతలందరికీ రాష్ట్ర ప్రభుత్వం వివిధ రాయితీలు కల్పిస్తోందన్నారు. కుటుంబం మొత్తం నిరంతరం కష్టపడి పనిచేసినా వారికి చాలినంత కూలి రావడం లేదని వివరించారు. కుప్పడం చీర తయారీకి ముగ్గురు వ్యక్తులు కలిసి పని చేయాల్సిందేనని, మూడు రోజులు కష్టపడినా కనీస కూలి డబ్బులు రావడం లేదని బందానికి అధికారులు వివరించారు. కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ సంయుక్త సంచాలకులు కె కన్నబాబు, జిల్లా సహాయ సంచాలకులు కె నాగమల్లేశ్వరరావు,డీఓ వెంకటేశ్వర్లు, చేనేతలు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కారమయ్యేనా.?

(మొదటిపేజీ తరువాయి)

ముందుకొచ్చాయి. పొలం ఉన్నా ఆన్‌లైన్‌లో పేర్లు లేవని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఆన్‌లైన్‌లో లేకుంటే వందేళ్ల నాటి ఆస్తికైనా విలువ లేకుండా పోయింది. ఎందుకంటే రిజిస్ట్రేషన్ జరగాలంటే ఆన్‌లైన్ తప్పనిసరి. పట్టాదారు పాసుపుస్తకాలుండీ ఆన్‌లైన్ చేయించుకోవాలంటే ఇప్పుడు రైతులకు పెద్దసవాలుగా మారింది. గ్రామస్థాయి నుంచి తహశీల్దార్ వరకూ ముడుపులు ఇస్తేనే ఈ ప్రక్రియ జరుగుతుంది. కనిగిరి తహశీల్దార్, సిబ్బందిని కలెక్టర్ తాజాగా సస్పెన్షన్ చేసిన ఘటనలో ఇదే జరిగింది. రైతు నుంచి భారీగా డబ్బులు డిమాండ్ చేశారు. రైతు భూమిని పాసుపుస్తకమో లేక వెబ్‌ల్యాండ్‌లో ఎక్కించే దానికి రెవెన్యూ యంత్రాంగానికి ఎందుకు డబ్బులు ఇవ్వాలి? అన్నదే ఇప్పుడు ప్రశ్న. డబ్బులు ఇవ్వకపోతే ఏదో సాకుతో భూమిని వివాదంలో పెడుతున్నారు. ఇలాంటివన్నీ ఇప్పుడు నిషేదిత జాబితాల్లోకి చేరిపోతున్నాయి. అన్నింటికీ రెవెన్యూ శాఖపరంగా జరిగిన తప్పిదాలే.. పలుచోట్ల మాన్యాల్లో ఎప్పుడో ఇళ్లు కట్టుకున్నారు. ఇప్పుడు వాటిని నిషేధిత జాబితాల్లో పెట్టారు

. ఒంగోలులో సుజాతనగర్‌కు ఇదే సమస్య ఉంది. మంగమూరు రోడ్డులోని పీర్లమాన్యం భూముల్లో ఉన్న నిర్మాణాలకూ ఇప్పుడు రిజిస్ట్రేషన్లు నిలిపేశారు. అపార్టుమెంట్లు కట్టి అమ్మకాలు జరిగాయి. ఇప్పుడు రిజిస్ట్రేషన్లు ఆపారు. ఇలా ఎందుకు చేస్తారో ఎవరికీ అర్థం కాదు. ప్లాట్లు వేసేటప్పుడు అన్ని అనుమతులూ ఇచ్చారు. అలాంటి వాటిని కూడా ఇప్పుడు నిషేదిత జాబితాల్లో పెట్టారు. ఇలా కూడా బాధితులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఇక ఒంగోలులో నకిలీ పత్రాలతో జరిగిన భూకుంభకోణాలు అలాగే కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో భూబాధితులు వణికిపోయారు. ప్రభుత్వం మారగానే వాటిని వదిలేశారు. సిట్ విచారణ కూడా అర్ధాంతరంగా ఆగిపోయింది. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీసర్వే వల్ల కూడా 8,900 సమస్యలు ముందుకొచ్చాయి. వీటిపైనా అర్జీలు అందాయి. ఏదేమైనా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను ప్రణాళికబద్ధంగా పరిశీలించి పరిష్కారం చేయాల్సిన అవసరం ఉంది. లేకుంటే మళ్లీ అవే అర్జీల రూపంలో తిరిగి రానున్నాయి.

స్కాలర్‌షిప్‌కు ఆరుగురు విద్యార్థులు ఎంపిక

స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - పంగులూరు

భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దీన దయాల్ స్పర్శ యోజన-ప్రతిభ అన్వేషణ పరీక్షలో కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రతిభ చూపి స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత తెలిపారు. రాష్ట్రస్థాయి వ్యాప్తంగా 40 మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. అందులో కొండ మంజులూరు పాఠశాలకు చెందిన చేతరాజుపల్లి పవన్ గోపికష్ణ, గుడిపాటి పూజాలోహిత, అమర అలేఖ్య, సంపంగల ప్రదీప్తి, చొప్పరపు లాస్య, ఎండ్లూరి వర్షశ్రీ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఒక్కొక్క విద్యార్థికి రూ. 6000 చొప్పున స్కాలర్ షిప్ అందజేయనున్నట్లు తెలిపారు. స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యార్థులను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోలి సంధ్యారాణి, వైస్ చైర్మన్ రావుల వెంకట నరసింహారావు, బాపట్ల డిఇఒ బి.పురుషోత్తం, ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాస రావు, ఎంఇఒలు నాగ భూషణం, వీరాంజనేయులు, గ్రామపెద్దలు చింతల సహదేవుడు ,దాత బొప్పూడి నాగేశ్వరరావు , పోస్టు మాస్టర్ తిరుమలయ్య తదితరులు అభినందించారు.

నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 5/2024

ఇన్

ఓ.ఎస్. 389/2014

పఠాన్ ఉస్మాన్ ఖాన్ .... డి.హెచ్.ఆర్

వర్సెస్

కూనపులి రంగారావు చనిపోయినందున వారసులు

కూనపులి సావిత్రమ్మ వగైరా ...... జె.డి.ఆర్స్

టు,

ఆర్-5.

కూనపులి సాగరిక, భర్త: లేట్ బాలగంగాధర్

కలుజువ్వలపాడు గ్రామం, తర్లుపాడు మండలం,

ప్రకాశం జిల్లా.

పై నెంబరు డి.హెచ్.ఆర్, జె.డి.ఆర్ అగు కూనపులి రంగారావు (లేట్) గారి డెత్ బెనిఫిట్స్‌ను పై దావాలోని ఐ.ఎ. 1368/2014లో రూ. 1,02,700/-ను జప్తు చేయించి ఉండి సదరు రంగారావు గారి గమిష్ని నుండి పై ఇ.పిలో జమ చేయించి కోర్టు ద్వారా పొందుటకు పై ఇ.పి. దాఖలు చేసి ఉండగా, కోర్టు వారు ఆర్-5 అగు మీరు హాజరగుటకు ఆక్షేపణలు తెలుపుకొనుటకు తేదీ: 27-01-2025కు వాయిదా వేసి యున్నారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

సయ్యద్ అలిజహీర్

అడ్వకేట్, మార్కాపురం

సెల్: 9490281499.

నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఎఫ్.డి. పిటిషన్ 2/2024

ఓ.ఎస్. 108/2012

పి.హుస్సేన్‌ఖాన్ (చనిపోయినందున వారసులు)

పి.రహమతున్నిషా వగైరా .... పిటీషనర్

వర్సెస్

షేక్ నాసర్‌వలి వగైరా ..... రెస్పాండెంట్లు

టు,

ఆర్-1)

షేక్ నాసర్‌వలి, తండ్రి: అల్లాభక్షు,

ఇంటి నెం: 1-203-ఇ-110ఎ5.

కరెంటు ఆఫీసు వెనుక, మార్కాపురం.

ఆర్-3)

పఠాన్ హబిబుల్లాఖాన్, తండ్రి: లేట్ హుస్సేన్‌ఖాన్

ఔట్ సోర్సింగ్ ఉద్యోగి, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు,

ఇంటి నెం: 1-1-16, గొర్లగడ్డవీధి, మార్కాపురం.

పై నెంబరు పిటీషనర్లు పై దావాలో పాలించిన ప్రిలిమినరి డిక్రీ మేరకు ఫైనల్ డిక్రీ పాలించమని పై నెంబరు ఎఫ్.డి. పిటిషన్ దాఖలు చేసి ఉన్నందున మీ నోటీసు నిమిత్తం పై కోర్టు వారి ఎదుట మీరు హాజరగుటకు 20-01-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదీన కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

సయ్యద్ అలిజహీర్,

అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ

మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 34/2024

బిజినేపల్లి లక్ష్మినరసింహారావు .... వాది

వర్సెస్

మంచికంటి శ్రీనివాసరావు .... ప్రతివాది

టు,

మంచికంటి శ్రీనివాసరావు,

తండ్రి: సుబ్బరాయుడు, వయసు: 65 సం॥,

వ్యాపారం, హిందూ, ఇంటి నెం: 6-41, నక్కావారి వీధి, బేస్తవారిపేట గ్రామం మరియు మండలం,

ప్రకాశం జిల్లా.

ఈ నెంబరు వాది దావా ప్లెయింట్ పరిహారం రాబట్టుకొను నిమిత్తం దాఖలు చేసినందున సదరు దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు 29-01-2025వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 29-01-2025

టి.శివప్రసాద్

అడ్వకేట్, మార్కాపురం.

దావా సమను

(సి.పి.సి. ఆర్డర్ 5 రూల్ 1 మరియు 5)

మహారాజశ్రీ

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 504/2024

యక్కలి శ్రీనివాసరావు .... వాది

వర్సెస్

1) యక్కలి వెంకటేశ్వర రాజ్

(చనిపోయినందున వారసులు)

2) యక్కలి భవాని శ్రీ ఆరాధ్య (మైనర్)

..... ప్రతివాదులు

ప్రతివాదులు

1. యక్కలి చిత్రలేఖ, వయసు: 32 సం॥, భర్త: లేట్ వెంకటేశ్వర రాజ్, హిందూ, గృహిణి, నివాసం: డోర్ నెం: 10-3-21ఎ, వివేకానంద విద్యాపీఠం దగ్గర, రెడ్డి మహిళా కళాశాల దగ్గర, మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా.
2. యక్కలి భవాని శ్రీ ఆరాధ్య, రెండు సంవత్సరాల వయసు, దివంగత వెంకటేశ్వర రాజ్ గారి కుమార్తె, వారి సహజ సంరక్షకురాలు మరియు తల్లి అయిన మొదటి అభ్యర్థి ద్వారా ప్రాతినిధ్యం చేయబడుచున్నది.

పై నెంబరు దావాలోని, వాది దావా పరిహారం నిమిత్తం అనగా మీలో 1వ వారికి భర్త, 2వ వారికి తండ్రి అయిన యక్కలి వెంకటేశ్వర రాజ్, వాదికి 09-06-2022వ తేదీన వ్రాయించి ఇచ్చిన స్థిరాస్తి చూపుడు ఆయకపు దస్తావేజు పైన, పై కోర్టులో, పై నెంబరున వాది మీ మీ దావా దాఖలు చేసియున్నాడు. ఇందు విషయమై మీకు పలుమార్లు దావ సమన్లు పంపగా, అవి మీకు ముట్టని కారణము చేత, ఈ దినపత్రిక దావా సమను ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 27-01-2025వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసు కొనవలసినది. లేని యెడల దావాను మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 27-01-2025

మార్కాపురం

అరవపల్లి శ్రీనివాసరావు

అడ్వకేట్, మార్కాపురం

సెల్: 9248515151.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 16/2022

ఇన్

ఓ.ఎస్. 81/2017

కేసరి రామ్‌భూపాల్‌రెడ్డి ...... డి.హెచ్.ఆర్

వర్సెస్

యక్కంటి వివేకానందరెడ్డి ..... జె.డి.ఆర్

టు,

యక్కంటి వివేకానందరెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి,

హిందూ, వ్యాపారం,

నివాసం: గొల్లపల్లి గ్రామం, తర్లుపాడు మండలం.

పై నెంబరు ఇ.పి.ని డి.హెచ్.ఆర్.కు రావలసిన బాకీని వసూలు చేసుకొను నిమిత్తం జె.డి.ఆర్.పై దాఖలు చేసి ఉన్నారు. ఈ ఇ.పి. నందు కోర్టు వారి ద్వారా జె.డి.ఆర్.కు అండర్ ఆర్డర్ 21 రూల్ 66 నోటీసులు పంపిననూ తీసుకొనకుండా తప్పించుకుని తిరుగుచున్నారు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున నీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 27-01-2025వ తేదీ ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడ మైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 27-01-2025

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి,

అడ్వకేట్, మార్కాపురం.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | Union Bank of India A Government of India Undertaking

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1.శ్రీ. దేసు కళ్యాణ్, తండ్రి: శ్రీనివాసులు, 2-1-318, రామాలయం దగ్గర, గద్దలగుంట, ఒంగోలు, ప్రకాశం జిల్లా. ఏపి-523001. **2. శ్రీమతి దేసు అపర్ణ,** భర్త: దేసు కళ్యాణ్, 2-1-318, రామాలయం దగ్గర, గద్దలగుంట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఏపి-523001.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ దేసు కళ్యాణ్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.06-11-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.01-02-2024** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.06-11-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, పెళ్ళూరు, సమీపంలో మరియు తూర్పు వైపు ఏరియా ఎన్.హెచ్-16, పెళ్ళూరు గ్రామ సర్వే నెం. 245/8, మొత్తం 388.40 చ.గ.లలో 32.00 చ.గ.లలో అవిభక్త మరియు అనిశ్చితపు వాటాలో "శ్రీ నివాసం" అపార్ట్‌మెంట్‌లో 1220 చ.అ.ల (ప్లింత్ ఏరియా & కామన్ ఏరియా)తో 4వ అంతస్తులో నివాస ఫ్లాట్ బేరింగ్ ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-2 శ్రీ దేసు కళ్యాణ్, తండ్రి: శ్రీనివాసులు గార్లకు చెందినది. **స్థలం హద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు-46 అ.లు, **దక్షిణం:** మంగిశెట్టి కోటేశ్వరరావు గారి ఆస్తి-76 అ.లు, **పడమర:** తాళ్ళ సింగయ్య గారి ఆస్తి-46 అ.లు, **ఉత్తరం:** ఆలయానికి చెందిన ఆస్తి-76 అ.లు. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** శూన్యాకాశము.

తేది: 06-01-2025 **అధీకృత అధికారి**

ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

క్రీడలతో స్నేహభావం

క్రికెట్ పోటీలను ప్రారంభించిన దామచర్ల సత్య

ప్రజాశక్తి-కొండపి

క్రీడలతో యువతలో స్నేహభావం పెరుగుతుందని మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎన్‌ఆర్‌కె యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ప్రారంభించారు. అనంతరం మొదటి రోజు కొండపి మండలం పెదకండ్లగుంట గ్రామానికి చెందిన క్రికెట్ టీంను, టంగుటూరు మండల కారుమంచి టీం ను పరిచయం చేసుకోవడం జరిగింది. అనంతరం సత్య కొంతసేపు బ్యాటింగ్ చేసి యువకులను ఉత్సాహపరి చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య, బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, వసంతరావు, రాష్ట్ర మహిళా నాయకురాలు రావి పాటి సీతమ్మ, మండల మహిళా అధ్యక్షులు బి.ప్రసన్న, యూత్ అధ్యక్షులు కాలేషా, సోమయ్య, రవి, సుబ్బరా మయ్య, ఆరికట్ల వెంకటరావు, మండలంలోని టిడిపి నాయకులు తదితరుల పాల్గొన్నారు.

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

క్రీడా దుస్తులు పంపిణీ

కొండపి యూత్ నాయకుడు నేతిరవికుమార్ ఆధ్వర్యం లో క్రికెట్ క్రీడాకారులకు రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య దస్తులను అందజేశారు. దస్తులు పంపిణీ చేసి అనంతరం క్రీడాకారులకు శుభాకాంక్షలు చెప్పారు.

కొండపిలో ఇటీవల ప్రారంభించిన కేఫ్‌సి ఫుడ్ కోర్టును రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సందర్శిం చారు. ముందుగా యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ మంచి నాణ్యత కలిగిన ఆహారాన్ని వినియోగదారులకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య, మండల టిడిపి నాయకులు, తదితరుల పాల్గొన్నారు.

కారుమంచి జట్టు విజయం

కొండపిలో ప్రారంభించిన నియోజకవర్గ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటులో మొదటి రోజు కొండపి మండలం పెదకండ్లగుంట టీం, టంగుటూరు మండల కారుమంచి టీం ఆడడం జరిగింది. ఈ రెండు టీంలో కారుమంచి టీం గెలుపొందినట్లు క్రికెట్ కమిటీ సభ్యులు తెలిపారు.

పాఠశాలలో పాఠ్య పుస్తకాలు దగ్ధం

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

మండల పరిధిలోని పెద్దనా గులవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఒక తరగతి గదిలో భద్రపరిచి ఉన్న పాఠ్యపుస్తకాలు ప్రమా దవశాత్తు కాలి బుడదయ్యా యి. తరగతి గదిలో నుంచి పెద్ద ఎత్తున పొగ వస్తుండడం అప్రమత్తమైన విద్యార్థులు, ఉ పాధ్యాయులు వెంటనే తలుపులు పగల కొట్టి లోపలికి వెళ్లగా పాఠ్యపుస్తకాలు తగలబడుతున్నాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే వందల కొద్దీ పుస్తకాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఘటన గు రించి సమాచారం అందుకున్న మార్కాపురం మండల విద్యా శాఖ అధికారి-2 శర్మాణి పాఠశాలకు చేరుకుని దగ్ధం అయిన పాఠ్య పుస్తకాలను పరిశీలించి మార్కాపురం గ్రామీణ పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ప్రమాదవశాత్తు ఘటన జరిగిందా? లేక ఎవరైనా ఆకతాయిలు ఈ అకృత్యానికి పాల్పడ్డారా? అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నట్లు సమాచారం.

కాలిపోయిన పుస్తకాలు

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన టిప్పర్

ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -మార్కాపురం రూరల్

స్కూటీని వెనుక నుంచి టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైన ఘటన మండల పరిధిలోని జమ్మనపల్లి గ్రామ సమీపంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరముల ప్రకారం.. మార్కాపురం పట్టణానికి చెందిన సుబ్బలక్ష్మమ్మ తన అక్క కుమార్తె రాధా(16)ను తీసుకొని ఎస్.కొత్తపల్లి గ్రామానికి తన ద్విచక్రవాహనంపై బయలుదేరింది. ఈ క్రమంలో సరిగ్గా ప్రమాద స్థలి వద్దకు రాగానే వెనక నుంచి వస్తున్న టిప్పర్ లారీ వేగంతో సుబ్బలక్ష్మమ్మ, రాధా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెనక కూర్చుని ఉన్న రాధా తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న సుబ్బలక్ష్మమ్మకు స్వల్ప గాయాలు కావడంతో ఆమె ప్రాణాలతో బయటపడింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు క్షతగాత్రులైన సుబ్బ లక్ష్మమ్మను ఆటోలో మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. ఘటన గురించి సమాచారం అందుకున్న మార్కాపురం డి.ఎస్.పి డాక్టర్ యు.నాగరాజు, సిఐ పి.సుబ్బారావు, గ్రామీ ణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అంకమ్మరావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరు కొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలిం చారు. మృతురాలు రాధా తల్లి ఇటీవల కాలంలో మృతి చెందడంతో ఆమె ఆలనా పాలన అమ్మమ్మ చూసుకుంటోంది. అమ్మ మ్మ వద్దనే ఉంటూ రాధా మార్కాపురం పట్టణంలోని ఒక ప్రైవేటు కళాశాలలో ఇం టర్ మొదటి సంవత్సరం చదువుతోంది. కాలేజీకి సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో పిన్నితో సొంత పని నిమిత్తం ఎస్.కొత్తపల్లి గ్రామానికి బయలుదేరారు. ఇంతలోనే టిప్పర్ లారీ రూపంలో మృత్యువు ఇలా కబలించడంపై రాధా కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమ వుతున్నారు. మృతురాలు రాధా కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాధ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 650/2022

ముక్కమళ్ల సుబ్బమ్మ .... వాది

వర్సెస్

ముక్కమళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి ..... ప్రతివాది

టు,

ముక్కమళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి, తండ్రి: బాల కోటిరెడ్డి ఇంటి నెం: 1/203-ఎ-188-బి. విద్యానగర్, మార్కాపురం టౌన్.

వాది, ప్రతివాది వద్ద నుండి ప్రామిసరి నోట్ల బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేసి ఉన్నది. కాని ప్రతివాది అయిన నీకు కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు దావా సమను పంపినను తీసుకొనకుండా తప్పించుకుని తిరుగుచున్నారు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున నీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 24-01-2025వ తేదీ ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కాని, లేదా వకీలు ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 24-01-2025

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి

అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:288/2023

రాజాల ఎరుకలయ్య ... వాది

వర్సెస్

యెనిమిరెడ్డి బాల కోటిరెడ్డి ...ప్రతివాది

To.

యెనిమిరెడ్డి బాల కోటిరెడ్డి, తండ్రి అంకిరెడ్డి, సౌమ్య అపార్ట్‌మెంట్, 4వ ఫ్లోర్, 2వ ఫ్లాట్, పండలిపురం, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది దావా ప్రామిసరీ నోటు పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ: 27-01-2025నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం.10:30 నిమిషములకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున దావాను తీర్మానించ బడును తెలుసుకొనవలయును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 27-01-2025

ఇట్లు

తాటికొండ రామ మోహన్‌రావు,

వాది తరపు అడ్వకేట్,

పొదిలి, ప్రకాశం జిల్లా.

సెల్ :9885636729.

చీటింగ్ కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

క్రికెట్ బెట్టింగులకు అలవాటుపడి మోసాలకు పాల్పడు తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారివద్ద నుంచి రూ.8 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సిఐ శ్రీ కాంత్ బాబు ఒంగో లులో వివరాలు వెల్లడించారు. నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన కొంజేటి వెంకటసురేష్ బాబు శనగల వ్యాపారం చేస్తుంటాడు. బల్లికురవ మండలం కొప్పరపాలెం గ్రామానికి చెందిన కోట విజయకృష్ణ, పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పాలింగరేక్ చెందిన చిక్కాల డొమ్మిక్ చక్రవర్తి ఇద్దరూ వెంకట సురేష్ బాబుకు ఫోన్ చేసిన తన మేనల్లు డిలాగా మాట్లాడి నమ్మించి వ్యాపారం చేసుకుంటామని, డబ్బులు అవసరమని నమ్మించి పలుమార్లు ఫోన్‌పే ద్వారా రూ.8,34,000 ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని ఫిర్యా దు చేశారు. వ్యాపారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ శ్రీకాంత్ బాబు, నాగులుప్పలపాడు ఎస్ఐ బి.శ్రీకాంత్ నిందితులు మోసం చేసిన సొమ్ముతో బెట్టింగ్ నిర్వహించేందుకు గోవా వెళ్తుండగా అరెస్టు చేశారు. వారివద్ద నుంచి రూ.8 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గతంలోనూ ఇలాగే పలువురిని మోసం చేసినట్లు పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయినట్లు పోలీసులు తెలిపారు. చాకచక్యంగా నేరస్తులను పట్టుకున్న పోలీసులను ఎస్పీ, డీఎస్పీ అభినందించారు.

ఉద్యోగం ఇప్పిస్తానని నగదు వసూలు

వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-బల్లికురవ : కల్లి అంజనేయ ప్రసాద్‌రెడ్డిపై గురువారం మండలంలోని కొనిదెన గ్రామానికి చెందిన గల్లా హరిబాబు ఫిర్యాదు చేశారు. ఫార్మాసిటీలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.1,75,000 తీసుకొని మోసం చేశాడని బల్లికురవ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. గత నాలుగు సంవత్సరాలుగా డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసి చుట్టూ తిప్పుకొని ఇబ్బందులకు గురి చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఉద్యోగం ఇప్పించకపోగా కులం పేరుతో తిట్టి దుర్భాషలాడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. నాకు తగు న్యాయం చేయాలని ఆయన బల్లికురవ ఎస్ఐకి మొరపెట్టుకున్నాడు.

వెంకటేశ్వర్లుకు వెంకయ్య నివాళి

ప్రజాశక్తి-కొండపి: కొండపి మండలంలోని గోగినేనివారిపాలెం గ్రామానికి చెందిన బొడ్డపాటి వెంకటేశ్వర్లు దశదిన కర్మకు కొండపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా బొడ్డపాటి వెంకటేశ్వర్లు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చింతల ఎక్స్‌పోర్ట్ అధినేత చింతల వెంకటేశ్వర్లు, గోగినేని వెంకటేశ్వరరావు, చింతల సుబ్బారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి-చీరాల : ప్రజల ప్రాణాలతో చెల గాటమాడు తున్న నాటు సారా తయారీ స్థావరాలపై గురువారం ఎక్సైజ్ శాఖ అధికా రులు దాడులు నిర్వహించారు. స్థానిక రామ్ నగర్‌లో తనిఖీలు చేశారు. ఆర్టీసీ గ్యారేజి వెనుక చిల్లచెట్ల వద్ద నాటు సారాయి తయా రు చేయుటకు వినియోగించే బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. అనంతరం బెల్లపు ఊట ఉన్న ప్లాస్టిక్ డ్రమ్ములను ధ్వంసం చేశారు.

వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-కొండపి : కుక్క కాటుకు ఒక వ్యక్తికి గాయాలైన సంఘటన మండలం లోని అనకర్లపూడి ఎస్సీ కాలనీలో గురువా రం చోటుచేసుకుంది. బాధితుడు రాజేష్ తెలిపిన వివరాల మేరకు.. రోడ్డులో తమ ఇంటి వద్దకు వెళ్తుండగా కుక్క అకస్మాత్తుగా వెనకనుంచి వచ్చి పట్టుకొని కరిచింది. అనకర్లపూడిలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, కుక్కల బారి నుంచి కాపాడాలని ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు.

దేవదాయ ధర్మదాయ శాఖ: ఆంధ్ర ప్రదేశ్

శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానము

మిట్టపాలెం (గ్రామం), కోవిలంపాడు పోస్ట్, సి.యస్.పురం(మం), ప్రకాశం జిల్లా.

టెండర్ నోటీసు నెం:2024-2025, తేది.06.01.2025

ప్రకాశం జిల్లా, సి.యస్.పురం మండలం, కోవిలంపాడు పోస్ట్, మిట్టపాలెం గ్రామంలో వెంచేసియున్న శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానములో తేది.20-02-2025 నుండి తేది.26-02-2025 వరకు జరుగబోవు శ్రీ స్వామివారి 67వ మహాశివరాత్రి మహోత్సవములకు ఈ క్రింది పేర్కొనబడిన ఐటమలు సప్లై చేయుటకు సీల్డ్ టెండర్లు కోరడమైనది.

1. ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ, మైకులు ఏర్పాటు చేయుటకు.
2. గుడ్డ పందిర్లు, షామియానాలు, హై రర్స్ సామానులు, స్టీలు బల్లలు, నీళ్ల డ్రమ్ములు వగైరాలు సప్లై చేయుటకు.
3. బ్రహ్మోత్సవముల సందర్భంగా పుష్పములు సరఫరా, కళ్యాణం కొరకు స్టేజి ఏర్పాటు, గర్భగుడి అలంకరణ..
4. సున్నపు పూతలు వేయుట (మెటీరియల్ & లేబర్ చార్జీలు)
5. పెయింటింగ్ మరియు కలరింగ్ (మెటీరియల్ & లేబర్ చార్జీలు)
6. భక్తుల సౌకర్యార్థం ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేయుటకు,
7. పార్కింగ్ ప్లేస్ క్లియరెన్స్, జంగిల్ క్లియరెన్స్ మరియు వివిధ మరమత్తుల నిమిత్తం (మైనర్ వర్క్స్)
8. ఎన్.యం.ఆర్ & సానిటేషన్ సిబ్బందిని సరఫరా చేయుట.
9. ఫోటోలు, వీడియో తీయుట మరియు ఆల్బమ్ తయారు చేయుట

సీల్డు టెండరు ఫామ్స్ ను తేది.16-01-2025 న అనగా గురువారం మధ్యాహ్నం 2.00 గంటల వరకు స్వీకరించి, అదేరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో కార్యనిర్వహణ అధికారి వారిచే సీల్డు టెండర్లు తెరవబడును. దేవస్థానం కార్యాలయం పనిచేయు వేళలలో రూ.500/-చెల్లించి చెల్లించి సీల్డు టెండరు ఫామ్స్ ను పొందగలరు. పూర్తిచేసిన సీల్డు టెండరు ఫామ్స్ ను తేది.16-01-2025 గురువారం మధ్యాహ్నం 02.00 గంటల లోపల 1వ ఐటమ్ నుండి 2వ ఐటమ్ వరకు రూ 25000/- 3వ ఐటమ్ నుండి 9వ ఐటమ్ వరకు రూ 5000/- చొప్పున నగదు లేదా దేవస్థానం పేరు మీద డి.డి. తో జతపరిచి దేవస్థానం కార్యాలయం నందు ఇవ్వవలెను. ఐటమ 1,2 లను కోడ్ చేయువారు షాప్ పేరుతో అకౌంటు ఉండవలెను. మరిన్ని వివరములకు దేవస్థానము కార్యాలయములో సంప్రదించి తెలుసుకొనగలరు.

శ్రీ స్వామి వారి సేవలో వ్యవస్థాపక చైర్మన్ | మిట్టపాలెం తేది:06-01-2025 | శ్రీ స్వామి వారి సేవలో కార్యనిర్వహణాధికారి

అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. మజుందర్

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందర్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులను ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. మజుందర్ డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంజుదర్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిరుద్యోగులపై పెద్దఎత్తున రాజకీయ వేధింపులు ప్రారంభమయ్యాయన్నారు. ఇప్పటికే ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లను 90 శాతం మేర తొలగించినట్లు తెలిపారు.విఒఎలను కూడా పెద్ద ఎత్తున తొలగించినట్లు తెలిపారు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు ప్రారంభమైనట్లు తెలిపారు. భట్టిప్రోలు గ్రామంలో అంగన్‌వాడీ సహాయ కురాలిపై కూటమి నేతలు ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదులు చేసి ఆమెను మానసిక శోభకు గురిచేస్తున్నట్లు తెలిపారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే సిడిపిఒ మూడు సార్లు అంగన్‌వాడీ సహాయకురాలికి మెమోలు ఇచ్చినట్లు తెలిపారు. సామాజికంగా వెనుకబడిన ఎస్‌టిలపై కూటమి ప్రభుత్వం దాడి చేస్తుందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కూడా పేద వర్గానికి చెందిన వారిపై జరుగుతున్న వేధింపుల పట్ల నిస్సహాయకంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చిరు ఉద్యోగులపై రాజకీయ వేధింపులు మానుకోవాలని కోరారు. భట్టిప్రోలులో అంగన్ వాడీ సహాయకురాలు పుష్పలతపై స్థానిక నాయకుడు నేరుగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మొదటిగా సారి ఇచ్చిన మెమోలో ఆ నాయకుడు పేరును కూడా ఐసిడిఎస్ అధికారులు ప్రస్తావించారని, ఇది నిరూపితమైందన్నారు. అధికారులు కూడా రాజకీయ ఒత్తిళ్లకు గురై మెమోలు ఇస్తున్నట్లు తెలిపారు. రాజకీయ వేధింపులో భాగంగానే అధికారులు మెమోలు ఇచ్చారన్న విషయాన్ని తాము నిరూపిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా చిరు ఉద్యోగులపై వేధింపు ఆపాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి జి.సుధాకర్ చేనేత కార్మిక సంఘం నాయకుడు ఎం.సత్యనారాయణ, పి. మనోజ్ పాల్గొన్నారు.

ఖోఖో టీమ్ సెలక్షన్ కమిటీ మెంబర్‌గా సీతారామిరెడ్డి

ప్రజాశక్తి -పంగులూరు

ఈనెల 13 నుంచి 19 వరకూ ఢిల్లీలో మొట్టమొదటి ఖోఖో ప్రపంచ కప్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో పాల్గొనే భారతదేశ టీం సెలక్షన్ కమిటీ సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామరెడ్డి ఎంపికైనట్లు ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తనకు ఉత్తర్వులు అందినట్లు సీతారాంరెడ్డి గురువారం తెలిపారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఖోఖో పోటీలలో పాల్గొనే టీంను ఎంపిక చేసే కమిటీ సభ్యుడిగా తనను ఎంపిక చేయటం పట్ల ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ సుదాను విట్టల్ కు, జనరల్ సెక్రెటరీ ఎంఎస్.త్యాగి కి, ఆంధ్రప్రదేశ్ ఖోఖో అసోసియేషన్ సభ్యులకు, తాను ఈ స్థాయికి చేరుకోవడానికి సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్యకు, మాగుంట ట్రస్ట్ చైర్మన్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు, శాప్ చైర్మన్ రవి నాయుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు టిఎస్ఆర్‌కె.ప్రసాద్, ఉపాధ్యక్షుడు పుల్లారెడ్డి, అసోసియేషన్ సభ్యులకు సీతారామిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

200 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి- ఇంకొల్లు

ఇంకొల్లులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో నర్సారావు పేటలోని నిమాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి కరి కమలేశ్వరరావు, విశ్రాంత ఎంఇఒ గోరంట్ల హరిబాబు ,క్యాంప్ ఇన్చార్జి వీరయ్య,సంఘం అధ్యక్షులు వై. కష్ణమూర్తి, కోశాధికారి తూమాటి ఆంజనేయులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గోపాలరావు, కార్యవర్గ సభ్యులు గోరంట్ల హరిబాబు, బ్రహ్మానాయుడు, తగిరశ వీరాంజనేయులు, నూతలపాటి చెన్నకేశవరావు, వజ్జా వెంకటేశ్వర్లు, రావి ఈశ్వరమ్మ, జాగర్లమూడి ప్రభాకరరావు పాల్గొన్నారు.

తిరుపతి ఘటనపై ఏలూరి దిగ్భ్రాంతి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

తిరుపతిలో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. దైవ దర్శనం కోసం వెళ్లిన భక్తులు మృతి చెందటం తీవ్ర మనోవేదనకు గురిచేసిందన్నారు. మృతులకు ఎమ్మెల్యే ఏలూరి సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. వ

తిరుపతి ఘటన పట్ల ఎంపిపి దిగ్భ్రాంతి

భట్టిప్రోలు : తిరుపతి చోటు చేసకున్న తొక్కిసలాటలో భక్తులు మృతి చెందటం పట్ల ఎంపిపి డివి.లలిత కుమారి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముక్కోటి సందర్భంగా తిరుపతికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని తెలిసి కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఆరుగురు మృతిచెందినట్లు ఆమె తెలిపారు. ఈ ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. చిత్తశుద్ధి లేని వ్యక్తులకు వివాదాస్పద వ్యక్తులకు టిటిడి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించిందన్నారు. టిటిడిని రాజకీయ కేంద్రంగా ప్రభుత్వం వినియోగించు కుంటున్నాని ఆమె ఆరోపించారు. మృతుల కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలన్నారు.

ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

ప్రజాశక్తి-వేమూరు

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వేమూరు నియోజక వర్గంలో రైతులకు అవసరమైన ఇరిగేషన్, డ్రైనేజీ కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులను అడిగి పలు అంశాల గురించి తెలుసు కున్నారు. నియోజకవర్గంలో ఇరిగేషన్ వర్క్ స్టేటస్‌పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కూనంనేనికి ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి-చుండూరు

మండల పరిధిలోని నడిగడ్డపాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కూనంనేని సత్య నారాయణ చౌదరి (80) బుధవారం రాత్రి అనారోగ్య సమస్యతో మృతిచెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సత్యనారాయణ చౌదరి మృతదేహాన్ని గురువారం సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకుల, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

రెండో రోజు మార్టూరు, చెన్నై జట్లు విజయం

ప్రజాశక్తి-మేదరమెట్ల

మ్యాచ్ ఆడుతున్న ఎంఆర్‌సిసి చెన్నై, ఎస్‌సి రైల్వే హైదరాబాద్ జట్లు

రావినూతలలోని ఆర్ఎస్‌సిఎ స్టేడియంలో నిర్వహిస్తున్న 31వ సంక్రాంతి కప్ క్రికెట్ పోటీలు ఉత్సాహం సాగుతున్నాయి. బుధవారం నిర్వహించిన మ్యాచ్‌లో మార్టూరు, చెన్నై జట్లు విజయం సాధించాయి. తొలి మ్యాచ్ నెక్స్ట్ గాన్ సిఎ హైదరాబాద్ ,మస్తాన్ 11 మార్టూరు జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ జట్టు తొలు బ్యాటింగ్‌ను ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లను కోల్పోయి 133 పరుగులు చేసింది .అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మస్తాన్ 11 మార్టూరు జట్టు కేవలం రెండు వికెట్లను మాత్రమే కోల్పోయి 13.1 ఓవర్లలో 137 పరుగులు చేసి ఎనిమిది వికెట్ల తేడాతో విజయాన్ని సాధించింది. మధ్యాహ్నం నిర్వహించిన రెండో మ్యాచ్‌లో ఎంఆర్‌సిసి చెన్నై వర్సెస్ ఎస్‌సి రైల్వే హైదరాబాద్ జట్ల తలపడ్డాయి. టాస్ గెలిచి ఎస్‌సి రైల్వే హైదరాబాద్ జట్టు తొలుత బౌలింగ్‌ను ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఎంఆర్‌సిసి చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లను కోల్పోయి 168 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ఎస్‌సి రైల్వే హైదరాబాద్ జట్టు ఐదు వికెట్లను కోల్పోయి 20 ఓవర్లలో 149 పరుగులు మాత్రమే చేసి 13 పరుగుల తేడాతో ఓటమి చెందింది. ఈ మ్యాచ్‌లను రావునూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి కారుసాల నాగేశ్వరరావు ,అసోసియేషన్ సభ్యులు రామినేని శ్రీనివాసరావు ,నరసింహారావు హరిబాబు, తదితరులు పర్యవేక్షించారు.

నేటి మ్యాచులు ఇవే...

శుక్రవారం ఉదయం జీడీసీఏ గుంటూరు వర్సెస్ మస్తాన్ 11 మార్టూరు జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. మధ్యాహ్నం ఉదయం ఆడిన మ్యాచ్‌లో విజేత వర్సెస్ ఎంఐఎస్ రాఖీస్ చెన్నై జట్ల మధ్య జరగనుంది.

ముందస్తు సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

గ్రామీణ ప్రాంతంలో నిర్వహించే సంక్రాంతి వేడుకల గురించి నేటి తరం చిన్నారులకు అవగాహన కల్పించేందుకు ముందస్తు సంక్రాతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు రాయల్ విద్యాసంస్థల అధినేత పేరం రవీంద్రబాబు తెలిపారు. రాయల్ పయనీర్,రాయల్ హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు, విద్యార్థిని, విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పేరం రవీంద్ర బాబు,పేరం స్వప్న, ఇన్‌ఛార్జి కుడారి మధుబాబు సంక్రాంతి పండుగ విశిష్టతను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపా ధ్యాయుడు డివి.బాలసుబ్రమణ్యం,రాయల్ పయనీర్ ప్రిన్సిపల్ బి.రాధిక,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్టూరు : మండల పరిధిలోని బబ్బేపల్లి, పాఠశాలలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు

మార్టూరు రాయల్ విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబరాలు

అంగన్‌కేంద్రంలో సంక్రాంతి సంబరాలు (చీరాల)

నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులకు గాలి పటాలు ఎగుర వేసే పోటీలు నిర్వహించారు.

కొల్లూరు : కొల్లూరు లోని శ్రీసాయి వాసవీ విద్యాసంస్థలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా భోగిమంటలు వేశారు. అనంతరం విద్యార్థినులు సంక్రాంతి ముగ్గులు వేశారు. ఓ విద్యార్థి హరిదాసు పాత్రలో అలరించాడు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

చీరాల: చీరాల పట్టణంలోని ముత్యాల పేట-1,గొల్ల పాలెం, కటకల వారి వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తలలపై భోగి పళ్ళు పోశారు. సంక్రాంతి పండుగ విశిష్టతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ కవిత, 5వ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి,10వ వార్డు కౌన్సిలర్ జి స్వాతి,11 వ వార్డు కౌన్సిలర్ టి అనిల్, సచివాలయ సిబ్బంది రాజేష్, తేజస్విని, అంజమ్మ, అనిత, అంగన్‌వాడీలు కష్ణకుమారి,జయలక్ష్మి, భారతి, శారద, మాధవి, సుమశ్రీ పాల్గొన్నారు.

నేడు దోర్నాలకు మంత్రి గొట్టిపాటి రాక

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం పెద్దదోర్నాల రానున్నారు. అక్కడ నుంచి మోట్ల మల్లికార్జునపురం వద్దకు చేరుకొని గిరిజనులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. గిరిజనుల సమస్యలు అడిగి తెలుపుకోనున్నారు. అనంతరం గిరిజన గూడేల్లో ఏర్పాటుచేసిన విద్యుత్, మౌలిక వసతులను పర్యవేక్షించనున్నారు. ఈ నేపథ్యంలో స్థల పరిశీలన, ఏర్పాట్ల గురించి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు బుధవారం మోట్ల మల్లికార్జున పురాన్ని సందర్శించారు. అక్కడి గిరిజనులతో మాట్లాడారు. విద్యుత్ శాఖ ఈఈ నాగేశ్వరరావుతో మాట్లాడారు. గిరిజన గూడేల్లో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సౌకర్యాల పట్ల విద్యుత్ ఈఈ నాగేశ్వరరావుతో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ గల దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటనను విజయవంతం చేయాలన్నారు. అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో నాసర్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, జనసేన మండల కన్వీనర్ మురళి, టిడిపి నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, భట్టుట రమణారెడ్డి, షేక్ మాబు, శేషాద్రి, చంటి, సుబ్బారెడ్డి, కాశయ్య, మౌలాలితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యుత్ ఈఈ నాగేశ్వరరావు మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

రాములు నాయక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రాములు నాయక్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన పాత్లావత్ రాములు నాయక్‌ను గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తిరెడ్డి మాట్లాడుతూ రాములు నాయక్ చిన్న వయస్సు నుంచే రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీని నమ్ముకొని పని చేస్తున్నారని చెప్పారు. ఒకసారి ఎంపిటిసిగా పని చేశారని గుర్తు చేశారు. వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా పని చేసిన ఆయన గిరిజనుల్లో చైతన్యం తీసుకొచ్చి గిరిజనుల్లో కూడా వైసీపీ పార్టీ బలోపేతం అయ్యేందుకు కృషి చేశారన్నారు. ఈ క్రమంలోనే ఆయన సేవలను గుర్తించిన పార్టీ తిరిగి రెండోసారి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, సర్పంచ్‌లు ఏకుల ముసలారెడ్డి, కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, గురిజేపల్లి వలి, హనుమా నాయక్, ఒంగోలు సుబ్బారెడ్డి, కందూరి గురు, బాశం శ్రీనివాసరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫాతిమా షేక్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని కష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఫాతిమా షేక్ 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ఎస్సై పి చౌడయ్య, కష్ణవేణి టాలెంట్ స్కూల్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణలు మాట్లాడుతూ చదువు గురించి కనీసం అవగాహన లేని రోజుల్లో బడుగు బలహీనవర్గాల ప్రజలకు అక్షర జ్ఞానం తెలియని వారి జీవితాల్లో అక్షర దీపం వెలిగించిన ముస్లిం మహిళ ఫాతిమా షేక్ అని కొనియాడారు. జ్యోతిరావు పూలే దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి తాను కూడా సమాజానికి సేవ చేయాలని ముందడుగు వేశారన్నారు. ఎంతోమంది మహిళలు చదువుకోటానికి తన వంతు సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. ప్రజలంతా ఫాతిమా షేక్ సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 మల్లు నాయక్, మాజీ మాజీ సర్పంచ్ కంచర్ల సత్యనారాయణ, సిపిఐ నాయకులు సిహెచ్ చెన్నయ్య, బీసీ నాయకులు బట్టపోతుల వెంకటేశ్వర్లు, మండ్ల సుబ్బయ్య, పి వెంకటేశ్వర్లు, పోసాని శ్రీరాములు, సొసైటీ సభ్యులు షేక్ చోటు, షేక్ సత్తార్, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమావేశాన్ని జయప్రదం చేయండి

రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఈ నెల 11 న ఆల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఎపిఆర్ పిఎ) ప్రకాశం జిల్లా విస్తత స్థాయి సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని అసోసియేషన్ అద్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రాంబాబు, గుళ్ళాపల్లి శేషయ్య గురువారం ఒక ప్రకటనలో కోరారు. శనివారం నాడు ఒంగోలు లోని పివిఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం పదిగంటలకు ప్రారంభం అవుతుందన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యన్.ఎ.శాస్త్రి, కె.సత్తిరాజు హాజరవనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి సంఘం సభ్యులు, ఇపిఎఫ్ పెన్షనర్లతో పాటు కేంద్ర ,రాష్ట్ర పెన్షనర్లు అందరూ హాజరు కావాలని కోరారు.

13న 'నా మంచి మాట' ఆవిష్కరణ సభ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గణపతి వెంకట శేషగిరిరావు రచించిన నీతి శతకం 'నా మంచి మాట'తో పాటు 'మన ప్రకాశం' అనే నాటికను ఈ నెల 13న మధ్యాహ్నం మూడు గంటలకు శ్రీ జనార్ధన స్వామి టెంపుల్ పాత కళ్యాణ మండపంలో ముఖ్య అతిథుల సమక్షంలో ఆవిష్కరించనున్నట్లు శ్రీ అన్నమయ్య సంగీత సాహిత్య వేదిక అధ్యక్షులు ఇనకొల్లు మస్తానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ ఈ పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, నరసం ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి హాజరవుతారని తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైసిపి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వైయస్‌ఆర్‌సీపీ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 13న ప్రారంభం కానుంది. ఈ నెల 12న మధ్యాహ్నం 2 గంటల లోపు ఎంట్రీ ఫీజ్ రూ.500 చెల్లించి టీమ్ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 8886422114, 9676531818ను సంప్రదించాలన్నారు. పోస్టర్‌ను ఆవిష్కరించిన వారిలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు ఏకుల ముసలారెడ్డి, రామావత్ అరుణాబాయి, ఆవుల కోటిరెడ్డి, పిలీప్, వైసీపీ మండలాల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, గంటా వెంకట రమణారెడ్డి ఉన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

ఇందిరమ్మ కాలనీలో సౌకర్యాల కల్పనకు కృషి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజాశక్తి కథనానికి స్పందన

యర్రగొండపాలెం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని హౌసింగ్ జిల్లా ప్రధాన అధికారి పి.శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ప్రజాశక్తి దినప్రతికలో ఈ నెల 8న 'ఇందిరమ్మ కాలనీలో సౌకర్యాలు కరువు' శీర్షికన ప్రచురించిన కథనానికి స్పందించారు. ఇందిరమ్మ కాలనీలో అంతర్గత రోడ్లు, సిమెంట్ రోడ్ల సదుపాయానికి చర్యలు తీసుకుంటానన్నారు. తాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేస్తానని చెప్పారు. రహదారుల వెంబడి ముళ్ల చెట్లను తొలగించి వీధి దీపాలను ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపినట్లు చెప్పారు. పక్కా గృహాలు నిర్మించుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేయగానే నిర్మించుకునే అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు.

ఐక్యత కోసం..

యువతకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

'ఐక్యత కొరకు ఆటలు.. యువ జన మైత్రికి బాటలు' నినాదంతో యువతకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా నగర కమిటీలు సంయుక్తంగా గురువారం నాడు స్థానిక మోటూరు ఉదయం కాలనీలో ఆటలపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ సంక్రాంతి వేడుక ప్రజలందరూ ఐక్యతకు ప్రతీ కగా అన్ని ప్రాంతాలలో నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. మహిళలు, యువతను ఉత్సాహపరచేందుకు తాము ఈ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆటలపోటీలతో పాటు ప్రజాసమస్యల పరిష్కారానికి తాము కషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ముగ్గులపోటీలు, స్కిప్పింగ్, మ్యూజికల్ ఛైర్స్, తాడు లాగుట, గిరిలో కుండ కొట్టుడు వంటి ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐద్వా నగర నాయకులు కె.విజయమ్మ, కె.వసంతలక్ష్మి, మంగమ్మ, భూలక్ష్మి, సత్యవతి, గోపి, సుబ్బారావు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

స్థల పరిశీలన చేస్తున్న సబ్‌కలెక్టర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పెద్దదోర్నాల పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి అవసరమైన స్థలం కోసం అక్కడే గల మార్కెట్ యార్డు స్థలాన్ని గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట సహదీత్ త్రివినాగ్ పరిశీలించారు. స్థల సర్వే నెంబర్లు, విస్తీర్ణం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం కోసం స్థలాన్ని సేకరించేందుకు వచ్చానన్నారు. మార్కెట్ యార్డులో గల స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపనున్నట్లు చెప్పారు. మార్కెట్ యార్డు ఏడీ ఉపేంద్ర కుమార్, తహశిల్దార్ శాంతి పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

'రెయిన్‌బో'లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని రెయిన్‌బో ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేశారు. మహిళా ఉపాధ్యాయులకు, విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సంధర్భంగా ఈ పాఠశాల చైర్మన్, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలా ఆనందంగా జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, చంద్ర, మురళి, చెన్నయ్య, మున్ని, అరుణ, వినతి, జ్యోతి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్

మస్టర్ పాయింట్ తనిఖీ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు గురువారం వేకువజామున రెండో డివిజన్ పారిశుద్ధ్య కార్మికుల మస్టర్ పాయింట్‌ను తనిఖీ చేశారు. కార్మికులతో ముఖాముఖి మాట్లాడారు. కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు అధికారులతో మాట్లాడి త్వరలోనే కార్మికులకు వ్యక్తిగత రుణాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్మికులకు సకాలంలో జీతాలు అందుతున్నాయా..! లేదా.? అనే విషయాలపై కమిషనర్ ఆరా తీశారు. కార్మికులకు అవసరమైన పనిముట్లు, ఇతర సామగ్రిని అధికారులు అందజేస్తున్నారా.? లేదా.? అని అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ బాబ్జి ఉన్నారు.

నేడు మంత్రి స్వామి పర్యటన

ప్రజాశక్తి-మద్దిపాడు

మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి డిబివి స్వామి, ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్ ప్రారంభోత్సవాలు చేస్తారని టిడిపి మండల అధ్యక్షులు మండవ జయంత్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మద్దిపాడులో మినీ గోకులం షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం కొలచనకోటలో రీసర్వే కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

అదనపు విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలి

◆ భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు ప్రజలు దగ్ధం చేయాలి ◆ సిపిఎం జిల్లా నాయకులు కంకణాల ఆంజనేయులు పిలుపు

ప్రజాశక్తి-దర్శి

ప్రజలకు జనవరి నెలలో సంక్రాంతి కానుకగా వచ్చిన విద్యుత్తు బిల్లులు షాక్‌కి గురి చేస్తున్నాయని, అధనపు చార్జీలు రద్దు చేయాలని, భోగి మంటల్లో ప్రజలు విద్యుత్తు బిల్లులు దగ్ధం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో ఈమని నాగేశ్వంరావు అధ్యక్షతన గురువారం జరిగిన సిపిఎం నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ప్రజలపై రూ.78 కోట్లు విద్యుత్తు అదనపు చార్జీల భారం మోపడంతో బెంబేలెత్తుతున్నారని అన్నారు. గతం కంటే 50శాతంపైగా చార్జీలు పెరిగాయని అన్నారు. దర్శిలో 2025 జనవరి 5న గృహ వినియోగదారులకు వచ్చిన కరెంటు బిల్లు పరిశీలించగా రూ.219 వాడిన చార్జీ అయితే ఫిక్సిడ్ చార్జీ, కష్టమర్ చార్జీ, డ్యూటీ, సర్ చార్జీ, ట్రూ ఆప్ చార్జీ, ఎఫ్‌పిపిసిఎ 4/22, 4/23, 11/24 తదితర చార్జీలు రూ.296 వచ్చాయని, మొత్తం కలిపి రూ.515 బిల్లు వచ్చిందని తెలిపారు. ఇలాగే 80 శాతం మందికి బిల్లులు రావడంతో షాక్‌కు ప్రజలు గురౌతున్నారని అన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని, స్మార్ట్ మీటర్లు బిగించమని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి ఇప్పుడు వైసిపి ప్రభుత్వం పెంచిందని చెప్పి, వాటిని రద్దు చేయకపోవడం అన్యాయమని అన్నారు. అధనపు చార్జీలు రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని తెలిపారు. తిరుపతి తొక్కిసలాట ఘటనపై సమగ్ర విచారణ జరిపించి ద్రోషులను శిక్షంచాలని కోరారు. మృతులకు, గాయపడిన వారికి నష్టపరిహారం అందించాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు మాట్లాడుతూ రైతుల వద్ద వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రూ.1400 లకే 75 కేజీల బస్తా ప్రవేటు వ్యాపారులకు అమ్ముతూ రైతులు బస్తాకి రూ.350 నుంచి 400 నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం మద్దత్తు ధర ప్రకటించిన విధంగా 75కేజీల బస్తా రూ.1740లకు రైతుల వద్ద కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. సమావేశంలో సిపిఎం శాఖ కార్యదర్శులు ఉప్పునారాయణ, కెవి పిచ్చయ్య, చిట్ల ఆదినారాయణ, పోట్లూరి పుల్లయ్య, అంజయ్య, రమాదేవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా నాయకులు కంకణాల ఆంజనేయులు

లండన్ టూర్‌లో ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

లండన్ పర్యటనలో బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

స్థానిక శాసన సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి లండన్ పర్యటనకు వెళ్లారు. గురువారం లండన్‌లో పర్యాటక ప్రాంతమైన లండన్ బ్రిడ్జిని సందర్శించారు.

క్రీడాకారులను సన్మానిస్తున్న ఎస్ఐ మురళి, మానవత తభ్యులు

క్రీడాకారులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని చందలూరు జడ్‌పిహెచ్‌ఎస్‌లో మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులను గురువారం ఘనంగా సన్మానించారు. విద్యార్థులు వై బ్రెట్లీ, దయాసాగర్, ఆనంద్‌కుమార్, ఎస్ పవన్‌కుమార్, ఎం రాకేష్, విద్యార్థులను సన్మానించి ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుప్రసాద్, సంస్థ చైర్మన్ డి దేవావరప్రసాద్, కె శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ ఎం మురళి, డాక్టర్ నాయక్, చెందలూరు హాస్పటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ లలిత సాగర్

టిడిపి అధ్యక్షులు నెమలయ్యకు మాతృవియోగం

ప్రజాశక్తి-కురిచేడు

తెలుగుదేశం మండల అధ్యక్షులు పిడతల నెమలయ్య మాతృమూర్తి పిడతల గురవమ్మ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పడమర వీరాయపాలెం గ్రామానికి వచ్చి పిడతల గురవమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నెమిలయ్య కుటుంబానికి ప్రఘాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల మాజీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, మొగల్ మస్తాన్‌వలి, గడ్డం బాలయ్య, డాక్టర్ షేక్ సునీల్, కాటం చంద్రారెడ్డి, కమతం నాగిరెడ్డి, వివిద హెూదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆటల పోటీలు

ప్రజాశక్తి-దర్శి

దర్శి నగర పంచాయతీ అద్దంకి రోడ్డులోని శివశంకర్ థియేటర్ ఎదురు వెలమవారివీధిలో ఈ నెల 14న సంక్రాంతి పండగ సందర్భంగా నెఐటియుసి, బికెఎంయు ఆధ్వర్యంలో ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కోటంశెట్టి హనుమంతరావు, బికెఎంయు రాష్ట్ర నాయకుడు జూపల్లి కోటేశ్వరావు తెలిపారు. స్థానిక గుజ్జుల సరళాదేవి భవనంలో గురువారం సమావేశం నిర్వహించారు. వివరాలకు 8184980338, 9059993480 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఆకట్టుకున్న చిన్నారుల సాంప్రదాయ వేషధారణ

సంక్రాంతి సంబరాల్లో ఆది ఆంధ్ర పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

స్థానిక ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు హెచ్‌ఎం గాయం కాశిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ప్రభుత్వం శుక్రవారం నుండి సంక్రాంతి పండుగ సెలవులు ప్రకటించినందున పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు సాంప్రదాయ వేషధారణతో ఆవరణలో ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థుల వేషధారణ ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణలో విద్యార్థులు రకరకాల రంగులతో ముగ్గులు వేసి గొబ్బెమ్మలు ఏర్పాటు చేశారు. విద్యార్థుల వేషధారణను చూసిన తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆట పాటల్లో పాల్గొన్న విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గాయం కాశిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులతో సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. గతేడాది కూడా సంక్రాంతి ముందస్తు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కెజి మస్తాన్, రహీం, ఎస్‌ఎంసి చైర్మన్ ఎన్ రూతు, వైస్ చైర్మన్ పి తిరుపతమ్మ, అంగన్‌వాడి కార్యకర్తలు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాళ్లూరు : మండలంలోని చింతలపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటుతూ సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులు వేసి, గాలిపటాలను ఎగురవేసి, భోగి మంట వేసి సంబరాలు జరుపుకున్నారు. సంక్రాంతి ప్రాధాన్యతను తెలియజేసే చిత్రలేఖనం గీసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రిక, ఉపాధ్యాయులు ప్రసన్నలక్ష్మి, అంగన్‌వాడి కార్యకర్త రమణమ్మ పాల్గొన్నారు.

కనిగిరి : మండలంలోని యేరువారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం మహబూబ్ ముంతాజ్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హరిదాసు తదితర వేషధారణలో అలరించారు. భోగి మంటలు వేసి, పిండి వంటలు చేసి ఆటపాటలతో సంతోషంగా గడిపారు. సంక్రాంతి ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఇఒ వి నాగిరెడ్డి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు

సంక్రాంతి వేడుకల్లో హరిదాసు వేషధారణలో విద్యార్థులు

నిరంకుశత్వం ప్రజాస్వామ్యానికి హానికరం

అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్‌కు కాంగ్రెస్ వినతి

ప్రజాశక్తి-తాళ్లూరు

కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కైపు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం గురువారం అందజేశారు. జాతిపిత బాపూజీని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించలేని కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి హానికరమని వెంకటకృష్ణారెడ్డి అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో మహాత్మా గాంధీకి, బాబాసాహెబ్ అంబేద్కర్‌కు, భారత రాజ్యాంగానికి ఎంతో గౌరవం ఉందని అన్నారు. అలాంటి వీరికి మనదేశంలో గౌరవం లేకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు. అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాను మంత్రి మండలి నుంచి తొలగించాల్సిన బిజెపి ఆయనకు మద్దతుగా నిలవడం భారత జాతి క్షమించదని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను హేళ్ళన చేసిన అమిత్‌షాను వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ చేసిన తీర్మానం పత్రాలను అంబేద్కర్ విగ్రహం పాదాల చెంత ఉంచి నినాదాలు చేశారు. ఆ పత్రంను తాళ్లూరు సర్పంచ్ చార్లెస్ సర్జన్‌కు అందజేశారు. అమిత్‌షాను వెంటనే రాజీనామా చేయాలని, అంత వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. వైఎస్ షర్మిలారెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పుంజుకుంటున్నదని అన్నారు. ప్రజా క్షేత్రంలో ఎన్‌డిఎ కూటమి పాలనపై ఆందోళనలు ఉదృతం చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పొలేసు, ప్రభుదాసు, నిరీక్షణకుమార్, నరేష్, ప్రసాద్, ప్రతాప్‌రెడ్డి, జనార్ధన్, సెల్వం, ఇజాక్‌బాబు, రాకేష్ పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పాలాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-సిఎస్ పురం

వడ్డే ఓబ్బన్న జయంతి సందర్భంగా జనవరి 11న రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించినందున స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి టిడిపి మండల అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) గురువారం పాలాభి షేకం చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి ఎన్‌సి మాలకొండయ్య, సర్పంచ్ శ్రీరామ్ పద్మావతీ, యూనిట్ ఇన్‌చార్జిలు బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకటకొండయ్య, కామానబోయిన వెంకటస్వామి, అట్లూరి రామకృష్ణరాజు, బండారు వెంకటరామయ్య, దేవడ్ల తిరుపతయ్య, పాములపాటి నరసయ్య పాల్గొన్నారు.

క్రీడా వికాస కేంద్రం ప్రారంభానికి చర్యలు

టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్

విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న మహేంద్రనాథ్

ప్రజాశక్తి-వేటపాలెం

క్రీడా వికాస కేంద్రాన్ని ప్రారంభించేందుకు సత్వర చర్యలు తీసుకుంటానని టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ తెలిపారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మరమ్మతులకు గురైన ఇండోర్‌స్టేడియాన్ని పరిశీలించారు. మరమ్మతలు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మహేంద్రనాథ్ మాట్లాడుతూ మరమ్మతుల అనంతరం క్రీడా వికాస కేంద్రాన్ని అందరూ వినియోగించుకునే విధంగా పణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ సెక్రెటరీ తాటి మాల్యాద్రిరావుకు సూచించారు.అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయుడు శేఖర్ రావుకు తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో మహేంద్రనాథ్ మాట్లాడారు. పాఠశాలలోని సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. క్రీడా వికాస కేంద్రం ప్రారంభించడానికి, ఆదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి చేయడానికి, ఆర్‌ఒ ప్లాంట్ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. చీరాల డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులతో ఉఉపాధ్యాయులు ఆత్మీయంగా ఉండాలన్నాఉ. ముఖ్యంగా చదువులో వెనకబడిన విద్యార్థుల సమస్యలను తెలుసుకోవాలన్నారు. బోధనా అభ్యసనలో వాళ్లను కూడా ముందుకు తీసుకెళ్లాలన్నారు. అనంతరం గత నవంబర్‌లో మాంద్రూస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన మాథ్స్ ఒలింపియాడ్‌లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ఏడవ తరగతి విద్యార్థి పధివి షణ్ముఖేశ్వర్‌కు రూ. 2 వేల నగదు, మెమెంటో, మెడల్, సర్టిఫికెట్ అందజేశారు. అదేవిధంగా ద్వితీయ స్థానంలో నిలిచిన 8వ తరగతి విద్యార్థి బట్ట లలిత సాయి విగ్నేష్‌కు రూ.1,000 నగదు, మెమెంటో, మెడల్, సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు బండ్ల భారతి, ఓల్డ్ స్టూడెంట్ సొసైటీ అధ్యక్షుడు ఊటుకూరు శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి రొండా దశరధరామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కడెం రాముడు వేటపాలెం ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఫాతిమా సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి- రేపల్లె

సంఘ సంస్కర్త, విద్యావేత్త భారతదేశపు మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా సేవలు భావితరాలకు ఆదర్శనీయమని న్యాయవాదులు, ప్రజా సంఘాల నాయకులు దోవా రమేష్ రంజి, మునిపల్లి సుబ్బయ్య, దారం సాంబశివరావు, మార్కెట్ వలి తెలిపారు. ఫాతిమా జయంతి స్థానిక అంబేద్కర్ విగ్రహం నిర్వహించారు. ఈ సందర్భగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కేసన వెంకట గోపాలరావు, రేపల్లె పట్టణ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది మెండు వెంకట సుబ్బారావు, మార్కెట్ వలి, న్యాయవాదులు మహమ్మద్ రబ్బానిచ ఆయుఖాన్, ఎజిపి జొన్నాదుల శివ నాగరాజు, ఒడుగు రాంబాబు, గుంటూరు విజయ కుమారి, ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లూరు కిషోర్, ఎస్‌ఆర్‌పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెరుకూరి లక్ష్మణరావు, కపారావు, కంచర్ల జాకబ్, ఈమని వెంకటేశ్వరరావు,సుబ్బారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

అద్దంకి : ఎపి ఎస్‌సి,ఎస్‌టి, బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో భారతదేశ మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా 194వ జయంతి గురువారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డోలా సువర్ణ పద్మావతి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఫాతిమా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. . అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు, చారిత్రక పరిశోధకులు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, విశ్రాంత ఆర్‌జెడి ఉబ్బా దేవపాలన, విశ్రాంత బ్యాంక్ మేనేజర్ తాళ్లూరి బాబూరావు, ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల : ఆంగ్లేయుల పాలనలో దేశవ్యాప్తంగా బాలికల విద్య కోసం విశేషంగా పాటుపడిన గొప్ప విద్యావేత్త ఫాతిమా షేక్ అని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి.సాయిబాబు తెలిపారు. ఫాతిమా షేక్ 194వ జయంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు సిహెచ్.భాస్కరరావు, అబ్దుల్ కలామ్, గౌరి, సుశీలవతి, సునీత, పద్మజ,వెంకటలక్ష్మమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి బాపట్ల

జిల్లా అభివద్ధికి పాత్రికేయులు సానుకూల దక్పథంతో తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముంద్రించిన 2025 క్యాలెండరు ,డైరీని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి గురువారం ఆవిష్కరించారు. గురువారం ఆవిష్కరించారు. . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధాన కర్తలుగా పాత్రికేయులు పనిచేయాల అన్నారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, ఆర్‌డిఒ గ్లోరియా,డిఎం హెచ్ఒ విజయమ్మ, తహశీల్దారు సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాస రావు,టిడిపి పట్టణ అధ్యక్షులు గోలపల శ్రీను, బాపట్ల మున్సిపల్ మాజీ ఛైర్మన్ నరాలశెట్టి ప్రకాశ రావు, బాపట్ల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోళ్లపూడి శివరామ ప్రసాద్, బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి బుర్రా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక జిల్లాగా 'మార్కాపురం'

- అద్దంకి, కందుకూరును 'ప్రకాశం'లో విలీనం చేస్తాం..
- వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తాం...
- విద్యుత్ శాఖ మంత్రి 'గొట్టిపాటి'

ప్రజాశక్తి-మార్కాపురం

ఎన్నికల సమయంలో మార్కాపురం జిల్లా చేస్తామని చంద్రబాబు చెప్పడం జరిగిందని, మార్కాపురం ప్రత్యేక జిల్లాగా చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. వైసిపి నేతలు కొందరు టిడిపిలో చేరికల సందర్భంగా స్థానిక సౌజన్య కన్వెన్షన్ హాలులో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి గొట్టిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవి మాట్లాడుతూ గత ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. పశ్చిమ ప్రకాశం ఆశాజ్యోతి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉమ్మడి ప్రకాశంలో ఉన్న అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశంలో విలీనం చేయడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. జగన్ ప్రభుత్వంలో పింఛను పెంచాలంటే ఐదేళ్లు పట్టిందన్నారు. చంద్రబాబు ఏకంగా రూ.4 వేలకు ఒకేసారి పెంచడం జరిగిందన్నారు. విద్యుత్ బిల్లుల పాపం మాజీ సిఎం జగన్‌దేనని చెప్పారు. ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ భారాలు మోపింది జగనే అని చెప్పారు. ఇప్పుడు పెరిగే ఛార్జీలు కూడా జగన్ ప్రతిపాదించినవేనని చెప్పారు. విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ మళ్లీ ధర్నాలు చేయడం ఏమిటన్నారు. జగన్ ప్రజల్లో విశ్వాసాన్ని మరింతగా కోల్పోయారన్నారు. దేశంలో ఏ పార్టీకి లేనంతగా టిడిపికి సభ్యత్వ బలం ఉందన్నారు. 97 లక్షల మంది సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని చెప్పారు. అంతకుముందు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తదితరులు మాట్లాడారు.

టిడిపిలో చేరిన 'గుంటక'

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు, పలువురు కౌన్సిలర్లు మార్కాపురం ఎమ్మెల్యే కందుల సారథ్యంలో మంత్రులు డోలా, గొట్టిపాటిల సమక్షంలో గురువారం రాత్రి టిడిపిలో చేరారు. వైసిపిలో కీలక నేతగా గుర్తింపు పొందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి తన అనుచరులతో భారీ ర్యాలీతో టిడిపిలో చేరారు. ఆయన చేరికను మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు సాదరంగా ఆహ్వానించారు. వైసిపికి చెందిన కౌన్సిలర్లు మారంరెడ్డి పుష్పలత, అంబడిపూడి బాలచెన్నమ్మ, దొడ్డా భాగ్యలక్ష్మి, డి.కరిముల్లా, డి.హర్షిత బాబి, కశ్శెట్టి నగేష్‌కుమార్, షేక్ కరీమున్, నాగఅరుణ, షేక్ నాసర్‌వలి, షేక్ చిన్నషెక్షావలి టిడిపిలో చేరిన వారిలో ఉన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- పర్చూరు

పర్చూరు మండలం వంకాయలపాడులోని ఆసరా వద్ధాశ్రమంలో ఆర్యవైశ్య సంఘం సహకారంతో చీరాల అపోలో హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వృద్ధాశ్రమం నిర్వహకురాలు భవనం జయలక్ష్మి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సాధారణ వ్యాధులతోపాటు బీపీ, షుగర్, దంత, ఎముకలు సంబంధించిన వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు.

పంగులూరు ఆర్ఐగా శ్వేత

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు ఆర్ఐగా టి. శ్వేత గురువారం బాధ్యతలు చేపట్టారు. శ్వేత గతంలో కొరిశపాడు మండల రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తుంది. ఉద్యోగోన్నతిపై ఆర్ఐగా ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు.

ఇంటింటి సర్వే

ప్రజాశక్తి వేటపాలెం

వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీ పరిధిలోని జంగిలి కోటేశ్వరరావు కాలనీలో అధికారులు గురువారం ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ వివరాలను సేకరించేందుకు విఆర్ఒలు, విలేజ్ సర్వేయర్‌తో 18 మంది బందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జంగిలి కోటేశ్వరరావు కాలనీలో నివసిస్తున్న యానాదులకు గతంలో నిర్మించి గృహాలు శిథిలావస్థకు చేరాయని, వాటిని పున: నిర్మాంచాలని కోరుతూ గతంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ అధ్యక్షులు దారా కోటేశ్వరరావు కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు జంగలి కోటేశ్వరావు కాలనీలో పర్యటించారు. యానాదుల గృహాలను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 90 కుటుంబాల వారి వివరాలు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రతినిధి భగవాన్ దాస్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమిత స్థలం పరిశీలన

ప్రజాశక్తి -పంగులూరు

పంగులూరు మండలం తూర్పు తక్కెలపాడు గ్రామ సర్వే నెంబర్ 79లో వాగు పోరంబోకు స్థలం ఉంది. చాల కాలంగా ఆ స్థలాన్ని దళిత కాలనీ వాసులు శ్మశాన వాటికగా వినియోగించుకుంటున్నారు. అందులో 20 సెంట్లు భూమి ఆక్రమణకు గురైంది. దీంతో దళిత కాలనీ వాసులు శ్మశాన వాటిక వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఈ సమస్య గురించి కాలనీ వాసులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా తహశీల్దారు పి.సింగారావు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది శ్మశాన వాటికను బుధవారం సర్వే చేశారు. ఆక్రమణలు తొలగించి హద్దురాళ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి బాపట్ల

ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నివారించేందుకు మున్సిపల్ అధికారులతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు తమ వంతు సహకారం అందించాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు. కవిత ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు నిషేధిద్దాం .. ప్లాస్టిక్ రహిత బాపట్లగా తీర్చు దిద్దుదాం.. అనే అంశంపై ముద్రించిన కరపత్రం గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి హాని కలుగుతున్న నేపథ్యంలో2022 జూలై 1 నుంచి ప్లాస్టిక్ వినియోగాన్ని కేంద్ర ప్రభుత్వం నిషేధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవిత ఆర్గనైజేషన్ అధ్యక్షుడు గుదే రాజారావు, మున్సిపల్ మేనేజర్ కన్నెగంటి జాన్ వెస్లీ ,పొందుగుల ప్రసాదరావు, ఏపూరి జోసెఫ్ పాల్గొన్నారు

'సూర్యలంక'ను అభివృద్ధి చేయాలి..

కలెక్టర్ జె.వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల సూర్యలంక బీచ్‌ని సర్వాంగ సుందరంగా, పచ్చదనంతో, ఆహ్లాదకరంగా అభివద్ధి చేసేందుకు అధికారులు కషి చేయాలని కలెక్టర్ జె.వెంకట మురళి కోరారు. సూర్యలంక బీచ్‌లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యలంక బీచ్‌కి రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించడానికి, సముద్ర స్థానాలకు అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారని అన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్‌డివో పి.గ్లోరియా, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా అటవీ శాఖ అధికారి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

జీవనోపాధి కల్పించాలి

గ్రామాలలోని నిరుపేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా జీవనోపాధి కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి మండల అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.ఉమా ఇతర అధికారులు పాల్గొన్నారు.

దళారీ నుంచి డబ్బులిప్పించాలి..

సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు రైతుల వినతి

ప్రజాశక్తి-బాపట్ల

శనగలు, కందులకు మంచి ధర వచ్చిందని, పది రోజుల్లో డబ్బులు ఇస్తానని నమ్మించి రైతులను మోసం చేసిన దళారీ గోగుల నాగరాజు నుండి తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని కోరుతూ రైతులు గురువారం సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య ఆధ్వర్యంలో కలెక్టర్ వెంకటమురళికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ యద్దనపూడి మండలం, చింతపల్లిపాడు, గన్నవరం, పూనూరు గ్రామాలకు చెందిన 9 మంది రైతుల నుండి రూ.70 లక్షలు విలువచేసే శనగలు, కందులు కొనుగోలు చేసి రైతులకు చెల్లించాల్సిన డబ్బులు ఇవ్వకుండా గోగుల నాగరాజు అనే దళారీ పారిపోయాడన్నారు. తొమ్మిది మంది రైతులు చిలకలూరిపేట, బొప్పూడి, యద్దనపూడి, పసుమర్రు కోల్డ్ స్టోరేజీల్లో శనగలు, కందులను నిల్వ చేసుకున్నారని, చిలకలూరిపేట కోల్డ్‌స్టోరేజిలో గుమస్తాగా పనిచేస్తున్న గోగుల నాగరాజు రైతులను నమ్మించి పది రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తానని ఏడాది క్రితం శనగలు, కందులు కొనుగోలు చేశాడని చెప్పారు. వీరితో పాటు మరికొంతమంది రైతుల వద్ద శనగలు, కందులు కొనుగోలు చేసి ఎవరికీ డబ్బులు ఇవ్వకుండా గ్రామం వదిలి పారిపోయాడని తెలిపారు. అతనిపై పోలీసులకు రైతులు ఫిర్యాదు చేశారన్నారు. భద్రాచలంలో నాగరాజు ఉన్నాడని తెలుసుకొని సమాచారాన్ని రైతులు పోలీసులకు తెలియజేశారని చెప్పారు. భద్రాచలం నుండి నాగరాజును తీసుకొచ్చి అతనిపై కేసు నమోదు చేసి పోలీసులు రిమాండు పంపారన్నారు. రైతులకు

కలెక్టర్‌కు సమస్య వివరిస్తున్న సిపిఎం నాయకులు

ఇవ్వాల్సిన డబ్బులు ఎక్కడున్నాయో మాత్రం తెలియలేదన్నారు. రైతుల డబ్బులతో ఏమేమి ఆస్తులు కొనుగోలు చేశాడో పూర్తి విచారణ చేయకుండానే పోలీసులు రిమాండ్‌కు పంపి.. చేతులు దులుపుకున్నారన్నారు. మరింత లోతుగా పరిశీలిస్తే నాగరాజు కొంతమంది మిల్లు యజమానులు, యజమానుల బంధువులు, స్నేహితులతో కుమ్మక్కై రైతుల్ని మోసం చేశాడని తెలిసిందన్నారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన శనగలు కందులు ఎక్కడెక్కడ మిల్లులకు తరలించారనే వివరాలను రైతులు కలెక్టర్‌కు అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు పెరవలి శ్రీనివాసరావు, గొట్టిపాటి వెంకటరావు, ప్రత్తిపాటి శ్రీనివాసరావు, గొట్టిపాటి విజయలక్ష్మి, యలనాటి హనుమంతరావు, అత్తోట శ్రీనివాసరావు, జాగర్లమూడి శ్రీనివాసరావు, చిన్నం సురేష్, కర్లపూడి సుబ్బారావు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఇ కట్టా వెంకటేశ్వర్లు

హెచ్‌టి వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎస్ఇ కట్టా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

హై టెన్షన్(హెచ్‌టి) కనెక్షన్ ఉన్న వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎపిసిపిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. ఎపిసిపిడిసిఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గురువారం హెచ్‌టి వినియోగదారులతో ఒంగోలు సర్కిల్, విద్యుత్ భవన్‌లో సూపరింటెండింగ్ ఇంజినీర్ సమావేశం నిర్వహించారు. సమూవేశంలో హెచ్‌టి వినియోగదారులు వారి సమస్యలు, సూచనలను అధికారులతో పంచుకున్నారు. ముఖ్యంగా ట్రూఅప్ ఛార్జీలు, ప్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ ప్రైస్ అడ్జస్ట్‌మెంట్(ఎఫ్‌పిపిపిఎ) ఇతర తొలగించాలని కోరారు. కార్యక్రమంలో సుబ్బారావు, ఎస్ఎఒ హరిబాబు, వీరయ్య, శ్రీనివాసులు, నాగేశ్వరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

దేవాలయాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు

ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ముక్కోటి ఏకాదశి పండుగ పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా దేవాలయాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవలసిన ముందస్తు భద్రత చర్యల గురించి జిల్లా ఎస్పీ గురువారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యా లయం నుండి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ముక్కోటి ఏకాదశి పండుగ పురస్కరించుకొని ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంటుందన్నారు. భక్తుల రద్దీని దష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శుక్రవారం వేకువ జాము నుండే దేవాలయాల వద్ద, పరిసర ప్రాంతాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.

అంతర్జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు శివారెడ్డి ఎంపిక

ప్రజాశక్తి-పంగులూరు

శివారెడ్డి

ఈ నెల 13 నుండి 19వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే అంతర్జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు పంగులూరుకు చెందిన శివారెడ్డి ఎంపిక య్యారు. శివారెడ్డి పంగులూరులోని ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో శిక్షణ పొంది రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని అనేక పథకాలు సాధించాడు. భారతీయ తపాల శాఖలో ఉద్యోగం సంపాదించి ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెలలో జరిగే ప్రపంచ స్థాయి ఖో ఖో పోటీలకు భారత్ జట్టు తరఫున ఆడనున్నారు. భారత జట్టులో ఆంధ్రప్రదేశ్ తరఫున ఎంపికైన శివారెడ్డిని రాష్ట్ర ఖో ఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి, పలువురు అభినందించారు.

ఉచిత వైద్యాన్ని దూరం చేసే

దుర్మార్గపు చర్యలు మానుకోవాలి

అఖిలపక్ష పార్టీల డిమాండ్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

వైద్య కళాశాల వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పిపిపి పేరు చెప్పి మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు ఆపిందని, పేదలకు వైద్య సాయం అందకుండా ప్రైవేటుపరం చేసే దుర్మార్గపు చర్యలు కూటమి ప్రభుత్వం మానుకోవాలని అఖిలపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజల వైద్యం కోసం నిర్మిస్తున్న మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణ పనుల పరిశీలనకు మార్కాపురం మెడికల్ కాలేజీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు రాయవరం గ్రామం పరిధిలోని మెడికల్ కాలేజీ నిర్మాణం పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు ఆపడం జరిగిందని, పనులు ఆపకుండా కొనసాగించి ఉంటే 99 శాతం పనులు పూర్తయ్యి ఉండేవన్నారు. కార్యక్రమంలో మార్కాపురం మెడికల్ కాలేజీ పరిరక్షణ కమిటీ కన్వీనర్ సిపిఐ ఏరియా కార్యదర్శి అందే నాసరయ్య, కో- కన్వీనర్ సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ, ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ రజాక్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు పి.రిహానాభాను, సిపిఎం మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, పి రూబెన్, జె నాగరాజు, జవాజి రాజు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల

అర్జీలు పరిష్కరించండి

కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ నెల 8వ తేదీతో రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో అన్ని మండలాల తహసీల్దార్లు, మండల సర్వేయర్లతో కలెక్టరేట్‌లో గురువారం సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలసి ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రెవెన్యూ సదస్సుల నిర్వహణకు నేపథ్యాన్ని, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని వివరించారు. ఇందు కోసమే ఇటీవల కలెక్టర్లకు జోనల్ స్థాయి సమావేశాన్ని మంత్రి, రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ. సి.సి.ఎల్.ఎ. నిర్వహించడాన్ని ప్రస్తావించారు. ఈ దఫ్యా రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఆమె స్పష్టం చేశారు. అనంతరం తహశీల్దార్లు లేవనెత్తిన సందేహాలను కలెక్టర్, సంయుక్త కలెక్టర్ నివృత్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సర్వేశాఖ సహాయ సంచాకులు గౌస్ బాషా డిఆర్ఒ బి.చినఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు కుమార్, సత్యనారాయణ, వరకుమార్ పాల్గొన్నారు.